بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ　نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ　وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 27.12.2019 (Telugu)**

## ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప బద్రి అనుచరులైన హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజియల్లాహు అన్హు సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 27.12.2019 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. గత ఖుత్బాలో హ్రజత్ సాద్ బిన్ ఉబాదహ్ ప్రస్తావన జరుగుచుండును. వారి గురించి నేను నేడు మరికొన్ని విషయములు ప్రస్తావింతును. బైఅతె అఖ్బ సానియా సందర్భమున నియమించబడిన 12 మంది (నఖీబ్) పర్యవేక్షకులలో ఒకరు హ్రజత్ సాద్ బిన్ ఉబాదహ్. వీరు ఖ్రజజ్ తెగలోని వంశము బనూ సాయిదహ్‌కు చెందినవారు. వీరు ఖ్రజజ్ తెగ నాయకులుగా యుండిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర హయాంలో వీరు గొప్ప అన్సార్ అనుచరులలో పరిగణించబడేవారు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు ఖిలాఫత్ కొరకు కొందరు వీరి పేరును కూడ సూచించిరి. వీరు హ్రజత్ ఉమర్ రజి కాలములో మృతి చెందిరి.

హ్రజత్ సాద్ బిన్ ఉబాదహ్, మున్జిర్ బిన్ అమర్, అబూ దజానా ఇస్లాం స్వీకరించినప్పుడు వీరందరు తమ తెగ బనూ సాయిదహ్ విగ్రహములను ధ్వంసము చేసిరి. మదీనాకు ప్రస్థానము చేస్తున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ సాయిదహ్ గృహముల వద్ద నుండి వెళ్ళిరి. అప్పుడు హ్రజత్ సాద్ బిన్ ఉబాదహ్, మున్జిర్ బిన్ అమర్, అబూదజానా ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! మీరు మా వద్ద వుండండి. మా వద్ద గౌరము, ధనము, బలము, దృఢత్వమున్నది. హ్రజత్ సాద్ బిన్ ఉబాదహ్ ఇంకా ఇట్లు మనవి చేసిరి. ఓ దైవ ప్రవక్తా! నా కంటే ఎక్కువ ఖర్జూర తోటలున్న వ్యక్తి నా జాతిలో మరెవరు లేరు, ఎవరికి నా కంటే ఎక్కువ బావులు లేవు, దీనికి తోడు ఆస్తి, శక్తి, అధిక సంఖ్య కూడ నాకు గలదు. బదులుగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబూ సాబిత్! ఈ ఒంటెను పోనివ్వుము. ఇది నేడు సూచించబడెను. తన ఇష్టముతో వెళ్ళును.

హ్రజత్ సాద్ మరియు మక్కా నుండి మదీనాకు వలస వచ్చిన తులైబ్ బిన్ ఉమైర్‌నకు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరభావము కుదిర్చిరి. ఔస్, ఖ్రజజ్‌లో వరుసగా నాలుగు తరాలు దానకర్తలుగా వున్న గృహము దలీమ్, అనంతరం అతని కుమారుడు ఉబాదహ్, అనంతరం అతని కుమారుడు సాద్, అనంతరం అతని కుమారుడు ఖైస్ తప్ప మరొకటి లేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినప్పుడు సాద్ ప్రతి రోజు ఒక పెద్ద పాత్ర ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పంపేవారు. అందులో మాంసము, సరీద్ అనగా రొట్టెల ముక్కలు మంసముతో కలిపి చేసిన వంట యుండేది. ఎక్కువగా మాంసముతో వండిన పాత్ర పంపేవారు. సాద్ పంపిన పాత్ర రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు వారి పవిత్ర సతీమణుల గదులకు కూడ పంపబడేది. హ్రజత్ జైద్ ఇట్లనిరి. మేము బనూ మాలిక్ బిన్ నజ్జార్ గృహములలో యుండేవారము. మాలోని ముగ్గురు లేదా నలుగురు ప్రతి రాత్రి వంతుల వారీగా భోజనము తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందించేవారము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ అబూ అయ్యూబ్ అన్సారి గృహములో సుమారు ఏడు నెలలు నివాసముండిరి. ఆ రోజులలో హ్రజత్ సాద్ బిన్ ఉబాదహ్, హ్రజత్ అసద్ బిన్ జరారహ్ క్రమం తప్పకుండా ప్రతి రోజు వారికి భోజనము పంపించేవారు. హ్రజత్ అయ్యూబ్ నాకిట్లు చెప్పినట్లు హ్రతజ్ జైద్ తెలిపిరి. ఒక రోజు రాత్రి హ్రజత్ సాద్ బిన్ ఉబాదహ్ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఒక పాత్ర పంపించిరి. అందులో తఫీషల్ యుండెను. ఇదొక రకమైన పులుసు. వారు దానిని పుష్టిగా త్రాగిరి. అప్పుడు తప్ప మరెప్పుడు వారు ఇలా పుష్టిగా త్రాగినట్లు నేను చూడలేదు. కావున మేము కూడ ఆంహ్రజత్ సల్లల్లాహు

అలైహి వసల్లం కొరకు దానిని సిద్ధము చేసే వారము.

హ(జ్రత్ అనస్ రజి ఇట్లు ఉల్లేఖించిరి. ఒక సారి హ(జ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఇంటికి ఆంహ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చి అస్సలాము అలైకుమ్ అనిరి. హ(జ్రత్ సాద్ నెమ్మదిగా వఅలైకుముస్సలాం వరహ్మతుల్లాహ్ అనిరి. కాని అది నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు వినిపించలేదు. కావున నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు సలాం చేసిరి. సాద్ కూడ మూడు సార్లు సమాధానమిచ్చిరి. కాని అది నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు వినిపించలేదు. కావున నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వెళ్ళిరి. హ(జ్రత్ సాద్ వారిని వెంబడించి ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! మీరు ఎన్ని సార్లు సలాం చేశారో అన్ని సార్లు నేను మీకు సమాధానమిచ్చాను. కాని మీకు వినిపించలేదు. మీరు చేసే శాంతి ఆశీస్సుల ప్రార్థన నేను అధికంగా పొందదలచితిని. అనంతరం నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను వారు తమ అంటికి తీసుకొచ్చి, కిశ్మిష్ అందించిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వాటిని తిని ఇట్లు దుఆ చేసిరి. మీ ఆహారము పుణ్యులు తినుచుందురు గాక! మీ కొరకు దేవదూతలు శాంతి ప్రార్థనలు చేయుదురు గాక! ఉపవాసకులు మీ వద్ద భుజింతురు గాక!

అల్లామా ఇబ్నె సీరీన్ ఇట్లనిరి. అహ్లె సుఫ్ఫ సాయంత్రము పూట భోజనము చేస్తున్నప్పుడు కొందరు ఒక్కొక్కరిని లేదా ఇద్దరిద్దని తమ వెంట తీసుకెళ్ళే వారు. కాని హ(జ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ 80 మందిని తమ వెంట తీసుకెళ్ళి భోజనము వడ్డించేవారు.

ఆంహ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చిన ఒక సంవత్సరం తర్వాత సిఫర్ నెలలో అబ్వా యుద్ధము కొరకు బయలు దేరిరి. అబ్వా మదీనా నుండి మక్కా ప్రధాన రహదారిలో జహ్ఫా నుండి 23 మైళ్ళ దూరాన యున్నది. ఇక్కడ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తల్లి ఆమినా సమాధి యుండెను. ఈ సందర్భమున ఆంహ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో హ(జ్రత్ సాద్ బిన్ ఉబాదహ్‌ను తమ బదులు అమీర్‌గా నియమించిరి. అబ్వా యుద్ధమునకు రెండవ పేరు విదాన్ యుద్ధమని అంటుంటారు.

విదాన్ యుద్ధమును ప్రస్తావిస్తు హ(జ్రత్ సాహిబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇట్లు ప్రస్తావించిరి. హ(జ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఉహద్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. మరో కథనములో ఇట్లు గలదు. అన్సార్ పతాకము బదర్ యుద్ధము సందర్భమున హ(జ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ వద్ద వుండెను.

బదర్ యుద్ధము కొరకు బయలు దేరునప్పుడు హ(జ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ అజబ్ నామ ఖడ్గము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కానుకగా అందించిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఏడు రక్షణ కవచములుండెను. వాటిలోని ఒక దాని పేరు జాతుల్ ఫజూల్‌గా యుండెను. దానిని హ(జ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పంపించిరి. ఇదే రక్షణ కవచమును అబూషామ్ యూదుని వద్ద 30 సాల జొన్నలకు బదులు ఒక సంవత్సరం కొరకు తాకట్టు పెట్టిరి. హ(జ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లు ఉల్లేఖించిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం జెండా హ(జ్రత్ అలీ వద్ద వుండేది. అన్సార్ జెండా హ(జ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ వద్ద వుండేది. యుద్ధము తీవ్ర రూపం దాల్చినప్పుడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్ పతాకము వద్ద వుండేవారు.

హ(జ్రత్ ఉసామా బిన్ జైద్ ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గాడిదపై స్వారి అయి హ(జ్రత్ సాద్ బిన్ ఉబాదహ్‌ను పరామర్శించుటకు వెళ్ళిరి. అప్పటికి ఇస్లాంలో చేరని అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ వున్నటువంటి సమావేశము సమీపము నుండి వారు సల్లం వెళ్ళిరి. వారి సల్లం వాహనము వలన దుమ్ము ధూళి లేచెను. కావున అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ తమ చద్దరుతో తన ముక్కు మూసుకొని ఇట్లనెను. మాపై దుమ్ము లేపకుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అస్సలాము అలైకుమ్ తెలిపి తమ గాడిద నుండి దిగిరి. వారిని వారు సల్లం అల్లాహ్ తఆలా వైపునకు ఆహ్వానించిరి. వారికి పవిత్ర ఖుర్‌ఆన్ చదివి వినిపించిరి. మా సమావేశాలకు వచ్చి మమ్ములను ఇబ్బంది పెట్టకు, తమ నివాసమునకు తిరిగి వెళ్ళు, నీ వద్దకు వచ్చిన వారికి

దీనిని వినిపించుమని అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ అనెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ కూడ అక్కడుండిరి. ఇది విని వారిట్లనిరి. ఓ దైవ ప్రవక్తా! మీరు మా సమావేశాలకు రండి. వచ్చి మాకు చదివి వినిపించండి. అప్పుడు ముస్లిములు, అన్యారాధకులు, యూదులు పరస్పరం కలహించుకొనిరి. ఒకరు మరొకరిపై దాడి చేసే పరిస్థితి ఏర్పడుచుండెను. కాని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని శాంతింపేసిరి. అనంతరం వారు సల్లం హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ వద్దకు వెళ్ళిరి. వారికి జరిగినదంతా వివరించిరి. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఇట్లు వేడుకొనెను. ఓ దైవ ప్రవక్తా! మీరు అతనిని క్షమించండి. అతనిని విస్మరించండి. అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్‌ను తమ నాయకునిగా ఎన్నుకొనుటకు ఈ నగర వాసులు నిర్ణయించుకొనిరి. కాని అల్లాహ్ తఆలా ఈ విషయమును అంగీకరించనందుకు అతడు అసూయతో మండిపోయెను. అందుకే మీతో అతడిట్లు ప్రవర్తించెను. ఇది విని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని విస్మరించిరి. వారు సల్లం వారి అనుచరులు అన్యారాధకులు, ఇతర మతస్థులతో దయాగుణముతో వ్యవహరించేవారు. వారు పెట్టే బాధలకు సహనము పాటించేవారు.

బదర్ యుద్ధము సందర్భమున నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో సలహా అడిగినప్పుడు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్తా! మీరు మమ్ములను అభిప్రాయమడుగుచున్నారు. ఎవరి హస్తములో నా ప్రాణమున్నదో ఆ ఉనికి ప్రమాణముగా సముద్రములో అశ్వములను వేయమని మీరు ఆదేశించినచో మేము అలాగే వేయుదుము. కథకుడిట్లు తెలిపెను. అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను వెంట తీసుకొని బదర్ ప్రాంతమునకు చేరుకొనిరి. హజ్రత్ అనస్ రజి ఇట్లు ఉల్లేఖించిరి. బదర్ యుద్ధము సందర్భమున వారు సల్లం శత్రువుల పేర్లు చెప్పుతు శత్రువులు ప్రాణాలు విడిచే స్థలము చూపిరి. వారు తమ హస్తమును భూమిపై పెట్టి ఇక్కడిక్కడ అని చెప్పేవారు. కథకుని ప్రకారము వారిలోని ఒక్కడు కూడ అటు ఇటు పడలేదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఉహద్ యుద్ధము కంటే ముందు ఒక రోజు శుక్రవారము సాయంత్రమున హజ్రత్ సాద్ బిన్ మఆజ్, హజ్రత్ ఉసైద్ బిన్ హజీర్, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ఆయుధములు ధరించి మస్జిద్ నబ్వీలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తలుపు వద్ద ఉదయం వరకు పహారా ఇచ్చిరి. ఉహద్ యుద్ధము కొరకు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలు దేరినప్పుడు హజ్రత్ సాద్ బిన్ మఆజ్, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ వారికి ముందు పరుగెత్తుచుండిరి. ఉహద్ యుద్ధము సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నిలకడగా వున్న అనుచరులలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ కూడ యుండిరి. వారు సల్లం ఉహద్ యుద్ధము నుండి తిరిగి వచ్చినప్పుడు తమ అశ్వము దిగి, హజ్రత్ సాద్ బిన్ మఆజ్, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ సహారా తీసుకొని గృహములోకి ప్రవేశించిరి. హమ్రావుల్ అసద్‌లో మాకు లభించిన ఆహారము ఖర్జూరములే అని హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ తెలిపిరి. ఈ సందర్భమున హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ 30 ఒంటెలు, ఖర్జూరములు అందించిరి. అవి హమ్రావుల్ అసద్ ప్రదేశము వరకు మాకు సరిపోయినవి.

బనూ నజీర్ యుద్ధము హిజ్రి 4వ సం॥లో సంభవించినది. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం యూదుల తెగ బనూ నజీర్ కోటలను 15 రోజుల వరకు చుట్టుముట్టిరి. ఈ సందర్భమున శత్రువుల యుద్ధ సామాగ్రి లభించెను. అప్పుడు వారు సల్లం సాబిత్ బిన్ ఖైస్‌ను రప్పించుకొని మీ జాతిని నా దగ్గరికి పిలువమని అనిరి. కావున వారు ఔస్, ఖజ్రజ్‌ను వారి దగ్గరికి పిలిచిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలాను కీర్తించిరి. అనంతరం ముహాజిర్లపై చేసిన అన్సార్‌ల ఉపకారములను ప్రస్తావించిరి. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీరు కోరినచో బనూ నజీర్ నుండి లభించిన ఫై ధనమును మీలో, ముహాజిర్లలో సమానంగా పంచెదను. ఇటులైనచో ముహాజిర్లు గతము మాదిరిగానే మీ గృహములు, ధనములలో యుందురు. కాని మీరు కోరినచో ఈ ధనమును ముహాజిర్లలో పంచి పెట్టెదను. తద్వారా వారు మీ గృహములను విడిచి పెట్టుతారు. బదులుగా హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజియల్లాహు అన్హు, హజ్రత్ సాద్ బిన్ మఆజ్ ఇద్దరు ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! సల్లల్లాహు అలైహి వసల్లం. మీరు ఈ ధనమును ముహాజిర్లలో పంచి పెట్టండి. కాని వారు గతము మాదిరిగానే మా గృహాలలో వుందురు. వెంటనే అన్సార్ కూడ గట్టిగా ఓ దైవ ప్రవక్తా! ఇందుకు

మేమందరము రాజీ పడుతున్నాము, అంగీకరిస్తున్నామని అనిరి. బదులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! అన్సార్, అన్సార్ సంతానమును కరుణించుము.

హజ్రత్ సాద్ తల్లి హజ్రత్ హమ్రహ్ బిన్తె మస్వూద్ మృతి చెందినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దౌమతుల్ జందల్‌లో వుండిరి. ఈ యుద్ధము హిజ్రి 5వ సం॥లో రబీవుల్ అవ్వల్ నెలలో సంభవించినది. హజ్రత్ సాద్ ఈ యుద్ధములో వారి సల్లం వెంట వుండిరి. నా తల్లి మరణించినది, మీరు ఆమె నమాజ్ జనాజ చదివించగలరని నేను కోరుకుంటున్నాని సాద్ వేడుకొనిరి. ఆమె మరణించి ఒక నెల గడిచినను వారు సల్లం ఆమె నమాజ్ జనాజ చదివించిరి. హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యిబ్ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. నా తల్లి ఆదేశించలేదు. కాని నేను వారి తరపున దానము చేసినచో అది వారికి లాభము కలిగించునా? అవునని వారనిరి. ఏ దానము మీకు ఎక్కువ ఇష్టమని వారడిగిరి. మంచి నీళ్ళు త్రాగించుమని వారనిరి. కావున హజ్రత్ సాద్ ఒక బావి తవ్వించి, ఇది సాద్ తల్లి పేరున అనిరి.

అల్లామా అబూతయ్యిబ్ షంసుల్ హఖ్ అజీమాబాది అబూదావూద్ విశ్లేషణలో ఇట్లు వ్రాసిరి. అన్నిటిని మించిన దానము మంచి నీళ్ళు అని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎందుకన్నారనగా ఆ కాలములో మంచి నీళ్ళ కొరత వుండేది. మంచి నీళ్ళు ధార్మిక, ప్రాపంచిక విషయములలో అన్నిటి కంటే లాభదాయకమైన, ప్రత్యేకంగా ఆ వేడి దేశములలో అత్యవసర వస్తువు అయినందున వారు దానిని ఉత్తమ దానమని తెలిపిరి. మదీనాలో వేడి తాపము, సాధారణ అవసరము, నీళ్ళ కొరత వలన దానిని అధిక విలువైనదిగా భావించబడెను. నేటికి నీరు విలువైనదిగానే భావించబడుతుంది. ఇందుకు ప్రభుత్వములు కూడ సూచిస్తుంటాయి. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజి ఇట్లనిరి. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. నేను నా తల్లి తరపున ఏమైనా దానము చేసినచో అది వారికి ప్రయోజనము కలిగించునా? బదులుగా అవునని వారు సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. కావున నా మిఖ్రాఫ్ తోట నేను వారి తరపున దానము చేస్తున్నాని వారు వేడుకొనిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇంకా వారి ప్రస్తావన కొనసాగుతుంది. తర్వాత ప్రస్తావింతును. ఇన్ షా అల్లాహ్.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |